# ప్రధాన మంత్రిని కలిసిన చైనీస్ రాష్ట్రపతి ప్రత్యేక దూత

జూన్ 9, 2014

చైనా విదేశాంగ మంత్రి మరియు చైనీస్ రాష్ట్రపతి శ్రీ క్సీ జింపింగ్ ప్రత్యేక దూత అయిన శ్రీ వాంగ్ యీ ను ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడి ఈ సాయంత్రము కలిశారు. భారత్ లోని కొత్త ప్రభుత్వముతో సంబంధాలను పెంచుకోవటానికి చైనా ప్రభుత్వము ఇస్తున్న ప్రాముఖ్యత గూర్చి, విశ్వములో భారత్ పాత్ర పై చైనా అనుకూల ధోరణి ని పునరుద్ఘాటించుటయే కాక, రెండు దేశాలు తమ తమ అభివృద్ధి ఆకాంక్షలను నెరవేర్చుకొనే ప్రయత్నాలలో, ద్వైపాక్షిక సంబంధాలకు సరైన భవిష్యత్తు దిశ కొరకు భారత్ నుంచి వున్న ఆశలను మరియు కోరికలను గురించి, ప్రత్యేక దూత తో రాష్ట్రపతి శ్రీ క్సీ పంపిన మాట సందేశమును ప్రధాని అభినందించారు.

రాష్ట్రపతి శ్రీ క్సీ ఈ సంవత్సరములో భారత్ సందర్శించవలసిందిగా ఇచ్చిన ఆహ్వానాన్ని ప్రధాన మంత్రి ప్రత్యేక దూత తో పునరుద్ఘాటించారు. త్వరలో చైనా సందర్శించవలేనని చైనీస్ ప్రీమియర్ శ్రీ లీ కేకియాంగ్ ఇచ్చిన ఆహ్వానాన్ని ప్రధాన మంత్రి స్వీకరించారు. ఇరు పక్షాలు దౌత్య మార్గాల ద్వారా ఈ పర్యటనల గూర్చిన మరియు బహు పాక్షిక శిఖర సమావేశాలలో రెండు దేశాల నాయకుల భేటీ లకు కావలసిన ఏర్పాట్లు చేస్తారు.

భారత్ మరియు చైనా ల మధ్య, విశేషమైన చారిత్రాత్మక మరియు అధ్యాత్మిక సంబంధాలకు వారసులైన రెండు దేశాల మధ్య సంస్కృతిక రాకపోకలను ముమ్మరము చేయడం, రెండు పక్క దేశాలుగా కౌంటర్-టెర్రరిజం వంటి విషయాలలో చేతులు కలపడం, ఆర్థిక భాగస్వాములుగా ఇరువురికీ లాభకరమైన వ్యాపార మరియు పెట్టుబడుల కోసం పాటుపడడం తో కూడిన మెరుగైన సహకారము తో సాధ్యం కాగలిగిన ఓ బలమైన మరియు సంపన్న ఆసియా ఖండము గురించి ప్రధాన మంత్రి నొక్కి వక్కాణించారు.

న్యూ ఢిల్లీ

9 జూన్, 2014